జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
మంగళవారం | 28 | జనవరి | 2025 ◆ పేజీలు : 10



## ఇంటర్ ప్రాక్టికల్, థియరీ పరీక్షలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలి

పరీక్షల నిర్వహణకు జిల్లా స్థాయిలో కమిటీ


ప్రతి ల్యాబ్ లో తప్పనిసరిగా 2 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

లేనిపక్షంలో పరీక్ష కేంద్రాలను రద్దు చేస్తాం

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



2 లో...



## బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలి..

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

*నల్గొండ జనవరి 27, (ప్రజాజ్యోతి)*

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 30 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. బాధితుల ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు.



## దుమ్ము, ధూళితో....

2 లో..

# ఉక్కిరి బిక్కిరి

దుమ్ముతో వ్యాధుల బారిన పడుతున్న జనం

ఎన్ని సార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం శూన్యం

పత్తా లేని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు

ఇంట్లో అన్నం తినాలన్న దుమ్ము ధూళితో నరకం అనుభవిస్తున్న జనం

◆ భువనగిరి రూరల్, ప్రజాజ్యోతి

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం లో కూత వేటు దూరంలో పగిడిపల్లి గ్రామంలో స్తంభాలు,తయారు చేసే కాంపెనీ నుండి దుమ్ము ధూళి తొ అనారోగ్యపాలౌతున్న వైన్యం గ్రామస్థులు పలుమార్లు అధికారులకు వినతిలు ఇచ్చిన కంపెనీ యాజమాన్యనికి చీమ కట్టినట్లు లేకపోవడం కంపెనీ నుంచి,వచ్చిన పొల్యూషన్ తగ్గించక పోవడం తో ప్రజలు అనారోగ్య పాలు అవుతున్నారు.కంపెనీలో ఎటువంటి మొక్కలు లేకపోవడం,ఆ దుమ్ము వరంగల్ హైదరాబాద్ హై వే ప్రయాణికులపై పడి ద్విచక్ర వాహనాలు ప్రమాదాలకు గురయ్యాయి.పీసీబీ అధికారులు తనిఖీ చేసిన దాఖలాలు లేవు.ఈ ఊరిలో చాలా మంది ఆయాసం దగ్గు న బారిన పడుతున్నారు.

## దివ్యాంగ మహిళకి...
# న్యాయం జరిగేనా...

సార్ ఇకనైనా మేలుకోండి అక్రమ పట్టా అని ఆధారాలున్న అలసత్వమేనా ....

ఆధారాలన్నీ ఉన్న పత్తాలేని ఉన్నత అధికారులు.....

నేటికీ వారం కావొస్తుంది ఇకనైనా స్పందించేనా......

*మోతె జనవరి 27( ప్రజాజ్యోతి ):*

సూర్యాపేట జిల్లా మోతె మండల పరిధి లోని నామవారం శివారులో గల 7 ఎకరాల 10 గుంటల భూమిని మోతె తహశీల్దార్ సంగమిత్ర మిగతా 2 లో...




## నూతన భవనాల నిర్మాణానికి
# ప్రతిపాదనలు పంపాలి..

పాతబడిన అంగన్వాడీ కేంద్రాలను వెంటనే కొత్త భవనాలలోకి మార్చాలి

రైతు భరోసా పెండింగ్ దరఖాస్తులన్నింటిని నెలాఖరులోగా పుష్కరించాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

*నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:*

పాతబడిన అంగన్వాడి కేంద్రాలు, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు, ఏరియా ఆసుపత్రుల స్థానంలో నూతన భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మండలాల ప్రత్యేక అధికారులు, సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. అలాగే పాతబడిన అద్దె భవనాలలో నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రాలను వెంటనే కొత్త భవనాలలోకి మార్చాల్సిందిగా ఆమె ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని మిగతా 2 లో...



## జర్నలిస్టులకు అండగా నల్గొండ ప్రెస్ క్లబ్

--ఆపదలో ఉన్న వీడియో జర్నలిస్టుకు ఆర్థిక సహాయం



*నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:*

జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా ప్రెస్ క్లబ్ అండగా ఉంటుందని నల్గొండ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు యరెడ్ల చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వీడియో జర్నలిస్టు రవిని ప్రెస్ క్లబ్ కార్యదర్శులు వరకాంతం కిరణ్ రెడ్డి, మొహ్మద్ సయ్యద్ తో కలిసి సోమవారం ఆయన పరామర్శించారు. అనంతరం ప్రెస్ క్లబ్ తరపున 25 వేలు ఆర్థిక సహాయం అందించారు. తోటి జర్నలిస్టుకు ఆపద వచ్చిన వెంటనే స్పందించిన సహచర జర్నలిస్టులందరికీ ప్రెస్ క్లబ్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ జర్నలిస్టులకు నల్గొండ ప్రెస్ క్లబ్ ఎప్పుడూ అండగా ఉంటుందని, ఏ ఆపద వచ్చినా ఆదుకునేందుకు ముందు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు నగర భాస్కర్, సోమచంద్రశేఖర్, వెంకన్న, రాజు, శ్రీను, కనకాచారి, డివి యాదవ్, కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ మహిళకి న్యాయం జరిగేనా.....

(మొదటి పేజీ తరువాయి...)

అక్రమంగా పట్టా చేశారు..దీనికి సమందించిన అన్ని ఆధారాలు ఉన్నప్పటికీ నేటికి జిల్లా అధికారా యంత్రాంగం స్పందించకపోవడం దివ్యంగురాలి పాలిట శాపం గత వారం రోజులుగా ఎమ్మార్వో కార్యాలయం ముందు నిరసన,ఆర్డీఓకి వినతిపత్రం,జిల్లా కలెక్టర్ వినతిపత్రం ఇవ్వడం జరిగింది.గత వారం రోజుల్లో పలు దిన పత్రికల్లో అక్రమ పట్టా అని కథనాలు వస్తున్నప్పటికీ మాకు పట్టనట్లు ఉన్నారు .జిల్లా అధికారులు ,మరణించిన వ్యక్తి పేరిట ఉన్న భూమి కుటుంబ సభ్యులకు రిజిస్ట్రేషన్ కావాలంటే కుటుంబ ధ్రువీకరణ ప్రామాణికం అలాంటిది ఈ భూమిని రిజిస్ట్రేషన్ చేయకూడదు అని భార్య పలుమార్లు ఎమ్మార్వో కార్యాలయంలో దరఖాస్తు చేసినప్పటికీ అక్రమంగా పట్టా చేసిన విషయం తెలిసిందే.బాధితురాలు పూలమ్మ అంగవైకల్యంతో ఉన్నపటికీ కార్యాలయాల చుట్టూ న్యాయం కొరకు తిరుగుతుంది..అధికారులు కొంచం మేలుకోండి.అక్రమంగా పట్టా చేసిన తహశీల్దార్ పై చర్యలు తక్షణమే ఉన్నతాధికారులు స్పందించ తనపై చర్యలు తీసుకోవాలని వేడుకున్నారు.

## రాంగ్‌సైడ్ డ్రైవింగ్ ప్రమాదకరం

ప్రమాదానికి ఎదురెళ్లొద్దు... ట్రాఫిక్ ఎస్సై మల్లేష్




*కోదాడ టౌన్, జనవరి 27 ( ప్రజా జ్యోతి ):*

రాంగ్‌సైడ్ డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమని కోదాడ ట్రాఫిక్ ఎస్సై మల్లేష్ అన్నారు. సోమవారం రోడ్డు భద్రత మసొత్సావాల్లో భాగంగా కోదాడ పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్లు వాహన చోదకులకుఅవగాహనకల్పించారు.నిబంధనల ఉల్లంఘనలో రాంగ్ సైడ్ డ్రైవింగ్ చాలా ప్రమాదకరంగా మారుతోందన్నారు. గత నెల రోజులుగా రాంగ్ డ్రైవింగ్ చేస్తున్న 150పైగా వాహనదారులపై చర్యలు తీసుకున్నట్లుపేర్కొన్నారు.ముందుకెళ్లి యూటర్న్ తీసుకోవాలంటే సమయం వృథా అవుతుందనే ఆలోచన మంచిది కాదని సూచించారు. కొందరు రాంగ్ రూట్ లో వాహనాలకు ఎదురెళ్లి ప్రాణాలపైకి తెచ్చుకుంటున్నారని , ఒక్కరికి ఆదర్శంగా ఉండాలే తప్ప రాంగ్ రూట్ ప్రయాణం చేయవద్దని సూచించారు. ఆయన వెంట పోలీసు సిబ్బంది, వాహన చోదుకులు ఉన్నారు.

# దుమ్ము, ధూళితో ఉక్కిరి బిక్కిరి





*భువనగిరి,రూరల్ జనవరి 27 (ప్రజాజ్యోతి)*

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం లో కూత వేటు దూరంలో పగిడిపల్లి గ్రామంలో స్తంభాలు,తయారు చేసే కాంపెనీ నుండి దుమ్ము ధూళి తొ అనారోగ్యపాలౌతున్న వైన్యం గ్రామస్థులు పలుమార్లు అధికారులకు వినతిలు ఇచ్చిన కంపెనీ యాజమాన్యనికి చీమ కట్టినట్లు లేకపోవడం కంపెనీ నుంచి, వచ్చిన పొల్యూషన్ తగ్గించక పోవడం తో ప్రజలు అనారోగ్య పాలు అవుతున్నారు. కంపెనీలో ఎటువంటి మొక్కలు లేకపోవడం,ఆ దుమ్ము వరంగల్ హైదరాబాద్ హై వే ప్రయాణికులపై పడి ద్విచక్ర వాహనాలు ప్రమాదాలకు గురయ్యాయి. పీసీబీ అధికారులు తనిఖీ చేసిన దాఖలాలు లేవు.ఈ ఊరి లో చాలా మంది ఆయాసం దగ్గు న బారి న పడుతున్నారు. గ్రామంలో ఉన్న ఏ ఇంటి మొక్కల పైన చూసినా దుమ్ము ధూళి వ్యాపించి ఉండడం కనిపిస్తుంది.ఈ కంపెనీలో ఎప్పటికప్పుడు నీళ్ల ట్యాంకర్ పెట్టి దుమ్ము రాకుండా నీళ్లు చల్లాల్సిన భాద్యత కంపెనీ పై ఉన్న ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం నిర్లక్షానికి నిలువు అద్దంగా కనిపిస్తుంది గతంలో ఇక్కడ కలెక్టర్ కార్యాలయం ఉండడం తో కొద్దిగా సేఫ్టీ ప్రికాషన్స్ తీసుకున్నారు. తరువాతి కాలంలో కలెక్టర్ కార్యాలయం రాయగిరికి మార్చడం తో మమ్మల్ని ఇప్పుడు ఎవరు ఏమి చేయలేరు. అనే ధీమాలో వ్యవహరిస్తున్నారని ప్రజలు అంటున్నారు.పొల్యూషన్ చేయబట్టి గ్రామస్థులు పట్టణానికి దగ్గర్లో రెంటుకు వుంటున్న పరిస్థితి నెలకొంది మరి చిన్న పిల్లల ఆరోగ్యం మాత్రం చాలా క్షీణిస్తుంది అని అంటున్నారు ముఖ్యంగా చిన్న పిల్లలకు తరుచూ జబ్బున పడుతున్నారు వారికి శ్వాస తీసుకోవడం చాలా ఇబ్బందిగా మారుతుంది అన్నారు హెవీ లారీలు ఎప్పుడు స్తంభాలు తీసుకొన్ని పోతుండడం ఆ లారీల శబ్దాలు కర్ణ భేరీ ఎప్పుడు పలిగిపోతుందనే భయాందోళనలో ప్రజలు బిక్కు బిక్కు మని భతుకు తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మరికొన్ని రోజులు గడుస్తే ఇక్కడ ప్రజలు జీవించడం గగనమే అంటున్నారు గ్రామస్థులు పొల్యూషన్ నుండి కాపాడాలని కాళ్ళు చెప్పులు అరిగేటట్లు తిరిగిన ప్రయోజనం లేదంటున్నారు ఇప్పటికీ అయినా మా ప్రణాలు పోకముందే పొల్యూషన్ నుండి మమ్మల్ని కాపాడాలని గ్రామస్థులు వేడుకుంటున్నారు.

## నూతన భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలి

(మొదటి పేజీ తరువాయి...)

సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం ఆమె జిల్లా అధికారుల సమ్మిలిత సమావేశంలో వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం నుండి ప్రారంభించిన రైతు భరోసా పెండింగ్ దరఖాస్తులన్నింటిని నెలాఖరులోగా పరిష్కరించాలని జిల్లాలోని అందరూ రెవెన్యూ డివిజనల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే ప్రభుత్వ ప్రాధాన్య పథకాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం వహించొద్దని చెప్పారు. ప్రజావాణి ద్వారా స్వీకరించిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, జిల్లా స్థాయితో పాటు, మండల గ్రామస్థాయిలో ఫిర్యాదుల పరిష్కారాన్ని వేగవంతంగా చేయాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాలు పాత అద్దె భవనాలలో నిర్వహిస్తున్నట్లయితే పడిపోయేందుకు అవకాశం ఉందని, దానివల్ల పిల్లలకు ప్రమాదం జరిగే ఆస్కారం ఉన్నందున వెంటనే కొత్త భవనాలలో కి మారాలని ఆమె సూచించారు. అలాగే జిల్లాలోని పాత భవనాలలో నిర్వహించే ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు, ఏరియా ఆసుపత్రులు, అంగన్వాడీ కేంద్రాల స్థానంలో



నూతన భవనాలు నిర్మించేందుకు ప్రతిపాదనలు సమర్పించాలని మండలాల ప్రత్యేక అధికారులు, సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సోమవారం సుమారు119 మంది పిర్యాదుదారులు వారి ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ తో పాటు, అధికారులకు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జంతువులపై క్రూరత్వాన్ని ప్రదర్శించకుండా అవగాహన కల్పించేందుకు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ కోటేశ్వరరావు, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి,పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఇంటర్ ప్రాక్టికల్, థియరీ పరీక్షలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలి

*నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:*

ఈనెల 29 నుండి ఫిబ్రవరి 22 వరకు, అలాగే మార్చి 5 నుండి మార్చి 25 వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ప్రాక్టికల్, థియరీ పరీక్షలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. ఇంటర్మీడియట్ ప్రాక్టికల్, థియరీ పరీక్షల నిర్వహణపై సోమవారం ఆమె ప్రజావాణి కార్యక్రమం అనంతరం సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సంవత్సరం నిర్వహించనున్న ఇంటర్మీడియట్ రెగ్యులర్, ఒకేషనల్ ప్రాక్టికల్ పరీక్షల సందర్భంగా ప్రతి ల్యాబ్ లో తప్పనిసరిగా 2 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆమె ఆదేశించారు. ప్రభుత్వ కళాశాలలో నిర్వహించే ప్రాక్టికల్ పరీక్షలకు ల్యాబులలో ప్రభుత్వం సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తుందని, ప్రైవేటు కళాశాలల్లో నిర్వహించే ప్రాక్టికల్ పరీక్షలకు ల్యాబులలో తప్పనిసరిగా యాజమాన్యాలు ఏర్పాటు చేయాలని ఒక వేళ లేనట్లయితే ఆ కళాశాలలకు ప్రాక్టికల్, థియరీ పరీక్షల కేంద్రాలను రద్దు చేయడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు. ఈనెల 29న ఎథికల్, హ్యూమన్ వాల్యూస్ ఎగ్జామినేషన్, 30న ఎన్విరాన్మెంటల్ ఎడ్యుకేషన్ ఎగ్జామినేషన్, ఈనెల 31, ఫిబ్రవరి 1న ఇంగ్లీష్ ప్రాక్టికల్ ఎగ్జామినేషన్ పరీక్షలు ఉంటాయని తెలిపారు. ఫిబ్రవరి 3 నుండి 22 వరకు ప్రథమ, ద్వితీయ సంవత్సరానికి సంబంధించి ప్రతిరోజు రెగ్యులర్, ఒకేషనల్



విద్యార్థులకు రెండు పూటల ఉదయం 9 నుండి 12 వరకు, తిరిగి మధ్యాహ్నం 2 నుండి 5 గంటల వరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. పరీక్షల నిర్వహణకు జిల్లా స్థాయిలో కమిటీని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. అలాగే మార్చి 5 నుండి 25 వరకు నిర్వహించే ఇంటర్మీడియట్ థియరీ పరీక్షలకు కూడా ఏర్పాట్లు చేయాలని, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, తాగునీరు, బందోబస్తు, జిరాక్స్ కేంద్రాల మూసివేత ,144 వ సెక్షన్ విధింపు, తదితర విషయాలపై సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దశ్రునాయక్, జిల్లా పరిశ్రమల అధికారి కోటేశ్వరరావు, గృహ నిర్మాణ శాఖ పీడీ రాజకుమార్, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

# సమరయోధుడికి...ఘన నివాళి

### కాంగ్రెస్ పార్టీకి గంగాధర్ సేవలు మరువలేనివి – ఎమ్మెల్యే బిఎల్ఆర్





**మిర్యాలగూడ, జనవరి 27, ( ప్రజాజ్యోతి ):** స్వాతంత్ర్య సమరయోధుడు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తిరునగరు గంగాధర్ పార్టీ చేసిన సేవలు మరువలేనివని మిర్యాలగూడ ఎమ్మెల్యే భక్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ )అన్నారు. గంగాధర్ వర్ధంతి సందర్భంగా సోమవారం తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాజీవ్ చౌక్ వద్ద గంగాధర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ చివరి శ్వాస వరకు బడుగు బలహీన వర్గాల కోసం,పార్టీ ఎదుగుదల కోసం పనిచేసిన వ్యక్తి గంగాధర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు ధీరావత్ స్కైలాబ్ నాయక్, డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు దైద సంజీవరెడ్డి, పగిడి రామలింగయ్య యాదవ్, మెరుగు రోశయ్య, ఉబ్బపల్లి సోములు, కిసాన్ సెల్ అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, తలకొప్పుల సైదులు, రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ రమేష్, చిల్లంచర్ల శ్రీనివాస్, ఇలియాస్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## అలుపెరగని పోరాటయోధుడికి ' పద్మశ్రీ ' పట్ల హర్షం

### దళిత సంఘాల ఆధ్వర్యంలో మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం



**మిర్యాలగూడ, జనవరి 27,( ప్రజాజ్యోతి ):** జాతి అభ్యున్నతి కోసం, సమాజం కోసం అలుపెరగని పోరాటం చేస్తున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ కి భారత ప్రభుత్వం ' పద్మశ్రీ 'ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ.... సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి,అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో మందకృష్ణ చిత్రపటానికి, పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జాతీయ కోర్ కమిటీ సభ్యులు దైద సత్యం మాదిగ, ఎంఎస్పి నియోజకవర్గ ఇన్చార్జి మచ్చ ఏడుకొండలు మాదిగ లు మాట్లాడుతూ జాతి కోసమే కాకుండా సామాజిక సమస్యలపై పోరాడి ఆరోగ్యశ్రీ లాంటి పథకాలకు కారణమైన మందకృష్ణ సేవలను గుర్తించి భారత ప్రభుత్వం పద్మశ్రీ ప్రకటించడం అభినందనీయ మన్నారు. పాలాభిషేకం అనంతరం, బాణాసంచా కాల్చి మిఠాయి లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వీహెచ్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అహ్మద్ ఖాన్ , వై హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వజ్జగిరి అంజయ్య , దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎడ్ల రమేష్ ,రేపూరి వీర ప్రతాప్, ఆకారపు రాములు , దైద కిరణ్ కుమార్,దైద రవికుమార్, పోలేపాక సురేందర్,ఉబ్బపల్లి శంకర్,దైద గోపి, అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు దైద శ్రీనివాస్ , రాంనాగయ్య,మహంకాళి సురేష్ ,దైద సురేష్, ఖాజా, సైదులు, గూడపూరి విజయ్, కొత్తపల్లి సైదులు, ధైద శరత్ కుమార్,అవిరెండ్లసందీప్, చిలుముల కొండల్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దగట్టుజాతరనురాష్ట్రపండుగగా గుర్తించాలి



**నడిగూడెం, జనవరి 27, ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్రంలో జరిగే అతిపెద్ద జాతరలలో సమ్మక్క,సారలమ్మ జాతరల తర్వాత స్థానం రెండవ అతిపెద్ద జాతరైన దురాజ్పల్లి లింగమంతుల(పెద్దగట్టు జాతర) జాతర. ఈ జాతర రెండేళ్లకు ఒకసారి మాఘ శుద్ధ పౌర్ణమితో మొదలై మూడు రోజులపాటు జరుగుతుంది. ఈ జాతరకు వివిధ రాష్ట్రాల నుండి దాదాపు కోటి మంది భక్తులు వస్తారు. ఈ జాతరను భారతదేశంలోని యాదవుల కుంభమేళాగా పిలుస్తారు. ఈ జాతరను రాష్ట్ర పండుగగా గుర్తించాలని 1997 నుండి కోరుతున్నాము. సమైక్య రాష్ట్రంలో నిర్లక్ష్యం వహించారు నూతన తెలంగాణ రాష్ట్రంలో కూడా టిఆర్ఎస్ నిర్లక్ష్యం చేయడం జరిగింది. ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర పండుగ గుర్తించాలని యాదవ రాజ్యాధికార సాధన సమితి వ్యవస్థాపకులు బడుగుల నాగార్జున యాదవ్ గారు ఈ ప్రభుత్వాన్నికీ విజ్ఞప్తి చేస్తున్నారు.

## వ్యక్తి కనిపించడం లేదు



**అడగూడూరు 27 (ప్రజా జ్యోతి )** అడ్డగూడూరు మండలం చిర్రగూడూర్ గ్రామానికి చెందిన చేగొని యాదగిరి తండ్రి రామయ్య, వయస్సు:55 సం"గల వ్యక్తి నిన్న మధ్యాహ్నం సుమరు సమయం 12 గంటల సమయం లో చిర్రగూడూరులోని తన ఇంటి నుండి చౌళ్ళరామారం గోడౌన్ దగ్గర మోత్కూరు రూట్ లోపోయే ఆటో ఎక్కినట్లుగా చూసిన వ్యక్తులు చెప్పగా ఆ తర్వాత నుండి కనిపించడం లేదని కుటుంబం సభ్యులు తెలిపారు.అతని ఆచూకి తెలిసిన, అతను కనిపించిన అడ్డగూడూరు పోలీసు స్టేషన్ కు సమాచారం ఇవ్వవలసినదిగా ఎస్సై నాగరాజు తెలపడం జరిగింది. ఫోన్ నెంబర్8712662511కు ఫోన్ చేయ్యాలని ఎస్ఐ నాగరాజు తెలిపారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం

### జానకి నగర్ లో సిసి రోడ్డు పనులను ప్రారంభిస్తున్న గ్రామ ప్రత్యేక అధికారి మానస



**చిలుకూరు జనవరి 27 (ప్రజా జ్యోతి ) :** మండలంలోని జానకి నగర్ లో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు 3 లక్షలతో సిసి రోడ్డు, ఎస్ డి ఎఫ్ 3 లక్షలతో గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో వంట గదుల నిర్మాణ పనులను గ్రామప్రత్యేక అధికారి ఎన్ఎస్పిఏఈ మానస ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ పనులను సకాలంలో నాణ్యవంతంగా చేయాలని సూచించారు. కార్యక్రమం లో పంచాయితీ కా ర్యదర్శి రజిత, ఎస్టీ సెల్ జిల్లా నాయకుడు భట్టు అమృనాయక్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నెల్లూరి భ్రమరాచారి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బర్మావత్ రాజేష్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ భట్టు శ్యామ్, నాయకులు బాలాజీ, రాఘవేంద్రరావు,రవి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

★ ఏఈ ప్రదీప్



**గరిడేపల్లి,జనవరి 27(ప్రజా జ్యోతి ):** సీసీ రోడ్డు నిర్మాణ పనులఏఈ ప్రదీప్ పరిశీలించారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో MRR నిధులతో సోమవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కుతుబు షాపురం నుంచి వెలిదండ గ్రామాల డబుల్ రోడ్డులో భాగంగా సీసీ రోడ్డు నిర్మాణ నాణ్యతన ఏఈ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ మేకల నాగేశ్వరావు,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు చెనగాని సాంబయ్య,మండల కార్యదర్శి కందుల వెంకటేశ్వర్లు,సర్పంచ్ కోటయ్య,వీసాల వెంకటేశ్వర్లు,చెనగని రాములు,సిపిఎం మండల కార్యదర్శి యానాల సోమయ్య,గుండు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీకి కుర్చీలు అందజేత



**గరిడేపల్లి,జనవరి 27(ప్రజా జ్యోతి ):** గ్రామ పంచాయతీకి కుర్చీలు అందించారు.సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం సీత్లతండ గ్రామ పంచాయతీకి అదే గ్రామానికి చెందిన గుగులోతు నాగరాజు నాయక్ పది కుర్చీలను బహుమతిగా ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి ప్రతి సంవత్సరం ఎంతో కొంత సాయం చేయడం సంతోషంగా ఉందన్నారు. అలాగే ప్రతి ఒక్కరు తమ తమ స్థాయిలో సాయం చేయడం వాళ్ల గ్రామ అభివృద్ధికి తోడ్పడి,పుట్టిన ప్రాంతం రుణం తీరుచ్చుకోవాలన్నారు.

## పోలేపాక రామచంద్రు ను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**తుంగతుర్తి, జనవరి 27,(ప్రజా జ్యోతి ):** తుంగతుర్తి నియోజకవర్గ అక్షిత రిపోర్టర్ పోలేపాక రామచంద్రు కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ ఎంపిటిసి రేగటి రవి సోమవారం పరామర్శించారు. రామచంద్ర తండ్రి బిక్షం ఇటీవల గుండెపోటు తో మృతి చెందిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న రేగటి రవి సోమవారం మండల పరిధిలోని తూర్పు గూడెం గ్రామంలో రామచంద్రు నివాసంలో బిక్షం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రేగటి రవి వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దాసరి శ్రీను, రేగటి వెంకటేష్, కొండగడుపుల శ్రీకాంత్, ఆకారపు ఎల్లయ్య, గడ్డం శివ,ముత్తిలింగం, తడకమల్ల నాగయ్య, ఉన్నారు.

## నోట్ బుక్స్, మహనీయుల చిత్రపటాలు పంపిణీ

**నాంపల్లి,జనవరి,27(ప్రజాజ్యోతి );** మండలంలోని వడ్డేపల్లి, లింగోటం,చిట్టెంపహాడ్ ,దామెర ప్రాథమికోన్నత పాఠశాలకు సోమవారం కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ శ్రీ చరణ్ సహకారంతో నోట్ బుక్స్, జాతీయ నాయకుల చిత్రపటాలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కస్తూరి ఫౌండేషన్ సభ్యులు నాంపల్లి సతీష్, తల్లోజు ప్రవీణ్ చారి, పొలగొని శ్రీకాంత్, పంగ ఈశ్వర్, మియపురం దేవాచారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందా రాజశేఖరం, ఉపాధ్యాయులు యాదయ్య,రమణ, ఇమామ్, జ్యోతి, శ్రీహరి, మహేష్, ఉజ్వల,శ్రవణ్, శిరీష, రవి, విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతి చరిత్ర భావితరాలు గుర్తుంచుకునేలా డైరీ, క్యాలెండర్ రూపొందించడం అభినందనీయం...!

– ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

*మిర్యాలగూడ, జనవరి 27, ( ప్రజాజ్యోతి ):*



జాతి చరిత్ర భావితరాలు గుర్తుంచుకునేలా నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్లు రూపొందించటం అభినందనీయమన్నారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్ ). సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాలెండర్ నందు బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జీవిత చరిత్ర, బంజారా గోత్రనామాలను ప్రచురించడం అభినందనీయమన్నారు.ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కొరకు ఉపాధ్యాయులు నిరంతరము విద్యార్థులను చైతన్య పరుస్తూ, విద్యార్థుల అభ్యున్నతి కోసం కష్టపడి పని చేయాలన్నారు. ఉపాధ్యాయుడు నిరంతర విద్యార్థి లా తనను తాను మెరుగుపరుచుకుంటూ, విద్యార్థులను తీర్చిద్దాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్,టీజీయుఎస్ జిల్లా అధ్యక్షులు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొర్ర కృష్ణ కాంత్ నాయక్, మిర్యాలగూడ ఎంఈ ఓ బాలు నాయక్,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బాణావత్ సైదులు నాయక్, ఉపాధ్యక్షులు మూడ్ తిరుపతి నాయక్, వెంకట్రాం నాయక్, విద్యాచందర్ నాయక్, హరి నాయక్, శ్రీను నాయక్, సీతారాం నాయక్, తులసిరామ్ నాయక్, శంకర్ నాయక్, అరుణ, కుర్ర శ్రీను తదితరులు ఉన్నారు.

# టిపిఈటిఎఫ్ మండల అధ్యక్షునిగా లక్ష్మీనారాయణ ఎన్నిక



*గరిడేపల్లి,జనవరి 27(ప్రజా జ్యోతి):*

తెలంగాణ ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ గరిడేపల్లి మండల అధ్యక్షులుగా కర్నే లక్ష్మీనారాయణ ను సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జిల్లా ఉపాధ్యక్షుడు మందాడి సైదులు అధ్యక్షతన నూతన కమిటీని ఎన్నుకోవటం జరిగిందన్నారు.మిగతా కమిటీ సభ్యులను ఫిబ్రవరి ఒకటి న ఎన్నుకుంటామని తెలిపారు. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానన్నారు.ఈ సమావేశంలో ప్రధాని నాగేశ్వరరావు,బాజోజు తిరపతాచారి,మేకపోతుల నాగయ్య,రఫీ,బొమ్మ వెంకటేశ్వర్లు,ప్రభాకర్, పుల్లయ్య, వెంకట రాములు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సంఘాలకు స్త్రీ నిది ద్వారా 58 కోట్ల 40 లక్షలు రుణాలు పంపిణీ

### జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి డిఆర్డిఓ శేఖర్ రెడ్డి



*నాంపల్లి,జనవరి,27(ప్రజా జ్యోతి):*

స్త్రీ నిది ద్వారా నల్గొండ జిల్లాలోని స్వయం సహాయక సంఘాలకు రూ. 58 కోట్ల 40 లక్షల చెక్కును జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి డిఆర్డిఓ పిడి శేఖర్ రెడ్డి చేతుల మీదుగా నల్లగొండ జిల్లా మహిళ సమైక్యకు అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ మహిళా సంఘాలు దినదినాభివృద్ధిగా ముందుకు సాగుతున్నాయని. ఆర్థికంగా వారి కుటుంబాలు అభివృద్ధి బాటలో నడవాలని ప్రతి ఒక్క మహిళా సంఘ సభ్యురాలు ఆర్థిక పురోగతి చెందాలని ఆశిస్తున్నారన్నారు. తీసుకున్న అప్పు ప్రతినెల సంఘ సభ్యులు చెల్లించాలన్నారు.ఈ కార్యక్రమంలో నాంపల్లి మండల కేంద్రానికి చెందిన జి ఇందిర స్త్రీనిధి తెలంగాణ రాష్ట్రం అధ్యక్షురాలు, శ్రీలేఖ ఆర్ ఎం, రామలింగయ్య బ్యాంకు లింకేజీ, బెనర్జీ, అనిత, నాగమణి, సువర్ణ, గీత, రేణుక, నగేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



*నడిగూడెం, జనవరి 27,ప్రజా జ్యోతి:*

మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నడిగూడెం మండలంలోని కాగిత రామచంద్రపురం గ్రామంలో నడిగూడెం ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మొలుగూరి సైదులు మాదిగ ఎమ్మెస్పీ మండల అధ్యక్షుడు మిట్ట గనుపుల మోసే ఎం ఎస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ పందిటి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది గ్రామ శాఖ అధ్యక్షులుగా బాణాల వెంకట్ ఉపాధ్యక్షుడిగా అనిల్ ప్రధాన కార్యదర్శిగా స్వామినీ నియమించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మొలుగూరి సైదులు మాదిగ మాట్లాడుతూ ఫిబ్రవరి 7న జరగబోయే వెయ్యి గొంతులు లక్ష డప్పులు కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు.

# మంగ్తా నాయక్ మృతి బాధాకరం దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



*మల్లేపల్లి, జనవరి 27, ( ప్రజా జ్యోతి ):*

మండల పరిధిలోని గల రాముని గుండ్ల తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రమావత్ మంగ్తా నాయక్ గారు మృతి చెందిన విషయం తెలుసుకొని నేడు కొండమల్లేపల్లి మండల పరిధిలోని వారి స్వగృహంలో రమావత్ మంగ్తా నాయక్ గారి భౌతిక కాయాన్ని నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,తన ప్రగాఢ సానుభూతి తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్గారితో పాటు టిపిసిసి సభ్యులు పిఏసిఎస్ చైర్మన్ వేణుధర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మండల పార్టీ అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దిశెట్టి సుధాకర్,మాజీ ఎంపీటీసీ లాలు నాయక్,మాజీ సర్పంచ్ రమావత్ రవి నాయక్,బాల్ సింగ్, జేమ్లా నాయక్, మోహన్ తదితరులు ఉన్నారు.

# ఉత్తమ్ దంపతుల చిత్రపటాలకు పాలాభిషేకం

*నడిగూడెం, జనవరి 27,ప్రజా జ్యోతి:*

రాష్ట్ర మంత్రి నలమాద ఉత్తమ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల చిత్రపటాలకు కాగిత రామచంద్రపురంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు. మండలంలోని కాగిత రామచంద్రపురం గ్రామాన్ని సంక్షేమ పథకాలు అమలుకు పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసినందుకు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నాయకులు మంత్రి ఎమ్మెల్యే కు గ్రామస్తుల ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భూత్కూరి వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు ముదిరెడ్డి నళిని వెంకటరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ గోసుల రాజేష్,గ్రామ శాఖ అధ్యక్షులు అలుగుబెల్లి గురువారెడ్డి, నాయకులు నాగిరెడ్డి లింగారెడ్డి, అలుగుబెల్లి చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు పాల్గొన్నారు.



# ఉత్తమ తహసిల్దార్ కు ఘన సన్మానం

*దామరచర్ల, జనవరి 27,( ప్రజా జ్యోతి ):*

మండల కేంద్రమైన దామరచర్ల లో స్థానిక రెవెన్యూ కార్యాలయంలో సోమవారం తహసిల్దార్ బానోతు జవహర్ లాల్ ను గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ తహసీల్దారుగా జవహర్లాల్ ఎంపికయ్యారు.వివిధ రైతుల భూ సమస్యల పరిష్కారం, దామరచర్ల మండల కేంద్రంలో గల ప్రభుత్వ భూముల పరిరక్షణకై ఉత్తమ పనితీరు కనబరిచినందుకుగాను నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చేతుల మీదగా అవార్డును అందుకోవడం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ధీరావత్ శ్రీను నాయక్ మాట్లాడుతూ మండల కేంద్రంలో గల ప్రజల పలు సమస్యలను ఎమ్మార్వో దృష్టికి తీసుకుపోగా సత్వరమే స్పందించి అనేక సమస్యలను పరిష్కరించడంతోపాటుగా ప్రభుత్వ భూములను పరిరక్షించేందుకు కృషి చేస్తూ, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడంలో విశేష కృషి చేయడం జరిగిందన్నారు. అంకితభావంతో పనిచేసే జవహర్ లాల్ ముందు ముందు మరిన్ని అవార్డులు పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో లావూరి రవి, ధీరావత్ మున్నా నాయక్, జగన్, రమేష్ నాయక్, దావీద్ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా వెంపటి వెంకటేశ్వరరావు ఏకగ్రీవ ఎన్నిక

*సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 27(ప్రజాజ్యోతి):*



సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా వెంపటి వెంకటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం హుజూర్నగర్ లో జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ ఆదేశాల మేరకు నామినేషన్ల ప్రక్రియ నిర్వహించడం జరిగింది.ఈ నామినేషన్ల ప్రక్రియ తాజా మాజీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు,నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మి శెట్టి శ్రీనివాస్ పర్యవేక్షణ లో ప్రస్తుత అధ్యక్షులు మాశెట్టి అనంతరాములు అధ్యక్షతన నామినేషన్ల ప్రక్రియ నిర్వహించగా జిల్లా అధ్యక్షులుగా ఎవరు ముందుకు రాక పోవడంతో వెంపటి వెంకటేశ్వరరావు ఒక్కరే నామినేషన్ వేయడంతో ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగింది.ఫిబ్రవరి 2 వరకు ఉండడంతో అధికారికంగా ప్రకటించనున్నారు.అనంతరం మిగతా కమిటీని ఎన్నుకొని ప్రమాణ స్వీకార కార్యక్రమం జరుపనున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన వెంపటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నా వంతుగా జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.ఎన్నికకు సహకరించిన ఆర్యవైశ్య సంఘ నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో ఎంపీడీవో వినతి పత్రం అందచేత



*ఆత్మకూర్ ఎం జనవరి 27(ప్రజా జ్యోతి )*

ఆత్మకూరు మండలం తిమ్మాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు విషయంలో అధికారుల నిర్లక్ష్యం వల్ల నిజమైన లబ్దారునికి ఇండ్లు మంజూరు కాలేదని రిసర్వే చేయించి లబ్ధిదారులకు అందే విధంగా చూడాలని మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ అన్నారు అదేవిధంగా ప్రభుత్వ నాలుగు పథకాలు మండలంలో అన్ని గ్రామాలలో అర్హులైన లబ్ధిదారులకు అందే విధంగా అధికారులు చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాస్పోక్ పర్సన్ బొబ్బలి ఇంద్రారెడ్డి కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి బండారు సత్యనారాయణ బీజేవైఎమ్ మండల పార్టీ అధ్యక్షులు పైల్ల ప్రశాంత్ బీజేవైఎం జనరల్ సెక్రెటరీ లోడి మహేష్ బూత్ అధ్యక్షులు లోడి వెంకటయ్య శ్యామల నరేష్ పరకాల రాంబాబు సూర్య నరేష్ పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే**





*ఆలేరు, జనవరి 27 (ప్రజాజ్యోతి):*

అనారోగ్యంతో మరణించిన మృతుడి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పరామర్శించారు. ఆలేరు మండలం సాయిగూడెం గ్రామానికి చెందిన బండి సిద్దయ్య ఆదివారం మరణించగా విషయం తెలుసుకున్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సోమవారం సిద్దయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె సిద్దయ్య మృతికి సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ మాజీ చైర్మన్ శంకరయ్య, బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్, నాయకులు మొరిగాడి వెంకటేష్, బీదనీ బాలరాజు, గంగాధరి సుధీర్, కొండ చంద్ర రెడ్డి, ఊదరి రాములు, పుట్ట పవన్, గోపు మహేందర్ రెడ్డి, చింతకాయల అంజయ్య, చింతకాయల నగేష్, భీమ గాని నర్సింలు, గవ్వల నరసింహులు తదితరులున్నారు.

## సీనియర్ రిపోర్టర్ కుమారస్వామికి ఘనంగా సన్మానం

**కుమార స్వామికి స్వామివారి ఫోటోలు అందజేస్తున్న పూజారులు**

*ఆలేరు, జనవరి 27 (ప్రజాజ్యోతి ):*

ప్రముఖ దినపత్రిక సీనియర్ రిపోర్టర్ వెలగల కుమారస్వామిని ఆలేరు పట్టణంలోని శ్రీ లక్ష్మీదేవి గోదాదేవి రంగనాయక దేవాలయం ట్రస్ట్ బోర్డు చైర్మన్ మోర్తాల గోపాల్ రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఇటీవల జరిగిన గోదాదేవి కళ్యాణ సందర్భంగా ట్రస్ట్ సభ్యుల సన్మానం లో భాగంగా సోమవారం కుమారస్వామిని ఆలయ అర్చకులు మంగళగిరి శేషగిరి, వరదరాజులు స్వామి వారి చిత్రపటాన్ని అందజేసి ఆశీర్వాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన పో రెడ్డి ప్రసాద్ తదితరులు ఉన్నారు.



## పోరాటయోధుడు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగకు ఘన సన్మానం

**దళిత సంఘాల ఆధ్వర్యంలో మంద కృష్ణకు శుభాకాంక్షలు**

*భూదాన్ పోచంపల్లి, జనవరి 27( ప్రజాజ్యోతి )*



తన జాతి అభ్యున్నతి కోసం, పేద ప్రజల సమజాభివృద్ధి కోసం అలుపెరగని పోరాటం చేస్తున్న ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగకు భారత ప్రభుత్వం పద్మశ్రీ ప్రకటించడంతో హర్షం వ్యక్తం చేస్తూ భూదాన్ పోచంపల్లి మండలంలోని జూలూర్ గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు యాకరి రేణుక నర్సింగ్ రావు హైదరాబాద్ లోని మంద కృష్ణ స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాలువతో సత్కరించి పుష్పగుచ్చము అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అయ్యప్పస్వామి ప్రసాదం అందజేశారు. అలాగే నర్సింగ్ రావు మాట్లాడుతూ జాతి కోసమే కాకుండా సామాజిక సమస్యలపై పోరాడి ఆరోగ్యశ్రీ లాంటి పథకాలకు కారణమైన మందకృష్ణ సేవలను గుర్తించి భారత ప్రభుత్వం పద్మశ్రీ ప్రకటించడం అభినందనీయ మన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు శపకా భిక్షపతి వంగురి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు

**గ్రామీణ యువత కు అవకాశం,జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్**

*నల్లగొండ జనవరి 27,(ప్రజా జ్యోతి)*

నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మిషన్ పరివర్తన్ యువతేజం కార్యక్రమంలో భాగంగా గ్రామీణ యువత యొక్క క్రీడా నైపుణ్యాలు పెంపొందించేందుకు గాను కబడ్డీ క్రీడలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పి ఒక ప్రకటనలో తెలిపారు.ఆసక్తి గల గ్రామీణ యువకులు తమ యొక్క టీం సభ్యుల పేర్ల జాబితాను సంబంధిత పోలీస్ స్టేషన్ లో తేది 02-02-2025 లోపు నమోదు చేసుకోగలరని పేర్కొన్నారు.తేది 03-02-2025 నుంచి 09-02-2025 వరకు మండల స్థాయిలో కబడ్డీ పోటీలు నిర్వహించనున్నారు.గెలుపొందిన అభ్యర్థులకు మొదటి బహుమతిగా 5000 రూపాయలు ద్వితీయ బహుమతి గా 2500 రూపాయలు తృతీయ బహుమతిగా 1500 రూపాయలు బహుకరించబడును. మండల స్థాయిలో గెలుపొందిన అభ్యర్థులకు తేది 10-02-2025 నుంచి 16-02-2025 వరకు డివిజన్ మరియు జిల్లా స్థాయిలో నిర్వహించనున్నారు.డివిజన్ స్థాయిలో గెలుపొందిన అభ్యర్థులకు ప్రథమ బహుమతిగా 10000 రూపాయలు, ద్వితీయ బహుమతి గా 5000 రూపాయలు, తృతీయ బహుమతిగా 2500 రూపాయలు బహుకరించబడును డివిజన్ స్థాయిలో గెలుపొందిన అభ్యర్థులకు జిల్లా స్థాయిలు పోటీలు నిర్వహించబడును.జిల్లా స్థాయిలో గెలుపొందిన అభ్యర్థులకు మొదటి బహుమతిగా గా 25000 రూపాయలు,ద్వితీయ బహుమతిగా 15000 రూపాయలు, తృతీయ బహుమతిగా 10000 రూపాయలు బహుకరించబడును.కావున జిల్లా యువకులు ఉత్సాహంగా పాల్గొనగలరని అన్నారు. అనంతరం జిల్లా కార్యాలయం నుండి కబడ్డీ పోటీల సంబంధించి పోస్టర్ విడుదల చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్పి డియస్పి రమేష్, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి,మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు,2 టౌన్ సిఐ రాఘవరావు పాల్గొన్నారు.

## ఈనెల 30న కబడ్డీ సీనియర్ జట్ల ఎంపిక

**కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పూల నాగయ్య**

*ఆలేరు, జనవరి 27 (ప్రజాజ్యోతి):*



ఈనెల 30న వలిగొండ మండలం తుర్కపల్లి గ్రామంలో సీనియర్ పురుషుల జిల్లా కమిటీ ఎలక్షన్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పూల నాగయ్య సోమవారం ఒక ప్రకటనలో విలేకరులకు తెలిపారు. ఈ ఎంపిక కార్యక్రమంలో పాల్గొని క్రీడాకారులు 35 కిలోల బరువు లోపు వారై ఆధార్ కార్డుతో హాజరుకావాలని, ఇందులో ఎంపికైన క్రీడాకారులు ఫిబ్రవరి 4 నుండి 7 వరకు అదిలాబాద్ జిల్లా డైట్ కళాశాల క్రీడా మైదానంలో జరిగే రాష్ట్ర క్రీడలలో పాల్గొంటారని తెలిపారు. ఈ సెలక్షన్లకు సంబంధించి మరిన్ని వివరాలకు అసోసియేషన్ ఉపాధ్యక్షుడు మహేందర్ యాదవ్ (సెల్ నంబర్ 99127 65695) కు సంప్రదించాలని తెలిపారు.

## ఘనంగా ఎలక్ట్రీషన్ డే

*నకిరేకల్, జనవరి 27 (ప్రజా జ్యోతి)*

నకిరేకల్ ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్ యూనియన్ ఆధ్వర్యంలో ఎలక్ట్రీషన్ డేను పురస్కరించుకొని సోమవారం మూసి రోడ్డు లోని మెగా ఎలక్ట్రికల్ షాపు వద్ద యూనియన్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం నకిరేకల్ పట్టణం లోని మెగా ఎలక్ట్రికల్ షాప్ నుండి మెయిన్ రోడ్ లోని గవర్నమెంట్ హాస్పిటల్ తిప్పర్తి రోడ్డు లోని హై స్కూల్, వెంకటేశ్వర థియేటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు కొండ శేఖర్, ఉపాధ్యక్షుడు కర్నాటి నగేష్, గౌరవ అధ్యక్షులు అంజయ్య, కోశాధికారి గాద మహేష్, కార్యదర్శి కేశబోయిన రాములు, మెగా ఎలక్ట్రికల్ ప్రొప్రైటర్ షేక్ వాజిద్, యూనియన్ సభ్యులు మల్లయ్య, రామచంద్రయ్య, జానయ్య, అనిల్, నడికుడి సురేష్, వీరప్ప, దండంపల్లి నరసింహ, లింగిడి శంకర్, తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**మోటర్ ర్యాలీ నిర్వహిస్తున్న ఎస్కేయం నాయకులు**

*ఆలేరు, జనవరి 27 (ప్రజాజ్యోతి):*

కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కె ఎం ) ఇచ్చిన పిలుపుమేరకు సోమవారం ఆలేరు పట్టణంలో మోర్చా నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా వామపక్ష రైతు సంఘాల నాయకులు కెమిడి ఉప్పలయ్య, కళ్లెపు అడవయ్య, బెజడి కుమార్, చెక్క వెంకటేష్, పిక్క గణేష్ వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని ఢిల్లీలో సంవత్సరం పాటు రైతులు ఢిల్లీ నగరాన్ని చుట్టి ముట్టి ఆందోళన నిర్వహించారని, ఈ సందర్భంగా రైతులకు మోడీ ప్రభుత్వం అనేక హామీలను ఇచ్చి ఇప్పటివరకు అమలు చేయలేదని అన్నారు. అధికారంలోనికి వచ్చిన వెంటనే రైతుల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన ప్రభుత్వాలు వాటిని పెండింగ్లో పెడుతూ రైతుల ఆత్మహత్యలకు కారణమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు మద్దతు ధర చట్టాన్ని అమలుచేసి, రుణ విమోచన చేయాలని, రైతుల సమస్యలను పరిష్కరించాలని పంజాబీ రైతు నాయకులు డల్లేవాలా చేపట్టిన నిరాహార దీక్ష 6 రోజులు గడుస్తున్న కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోకపోవడం దారుణమని, వెంటనే దీక్షను విరమింపజేసి రైతు సమస్యలను పరిష్కరించాలని అన్నారు. దేశానికి వెన్నుముకైనా రైతుకు పాలకులు వెన్నుపోటు పొడుస్తున్నారని, రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, అమరులైన రైతు కుటుంబాలకు ఆర్థిక సాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆలేర్ పట్టణంలోని ప్రధాన రహదారులకుండా భారీ ఎత్తున మోటర్ బైక్ ర్యాలీ నిర్వహించారు.



# వికలాంగురాలలకు న్యాయం జరగకపోతే రాష్ట్ర సచివాలయాన్ని ముట్టడిస్తాం....

## భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ డిమాండ్



**మోతె జనవరి 27 ( ప్రజాజ్యోతి )**

వికలాంగురాలు మట్టపల్లి పూలమ్మ భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన మోతె మండలం ఎమ్మార్వో సంఘ మిత్ర ను వెంటనే సస్పెండ్ చేయాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ డిమాండ్ ఎమ్మార్వోను సస్పెండ్ చేయకుంటే తెలంగాణ రాష్ట్ర సచివాలయాన్ని ముట్టడిస్తామని వెల్లడి వికలాంగురాలైన మట్టపల్లి పూలమ్మ అనే మహిళ వికలాంగురాలికి రావలసిన భూమిని ఇతరులకు పట్టా చేసిన మోతే తహసిల్దార్ సంఘ మిత్రను వెంటనే సస్పెండ్ చేయాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ డిమాండ్ చేశారు. సోమవారం సూర్యాపేట ఆర్డీవో కోర్టులో విచారణకు హాజరైన అనంతరం మీడియాతో మాట్లాడిన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ తెలంగాణ రాష్ట్రంలో వికలాంగుల భూములకు రక్షణ లేకుండా పోయిందని రాష్ట్రంలో అనేక మంది సకలాంగులు వికలాంగుల భూములను అక్రమంగా ఆక్రమించుకుంటూ వికలాంగులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసిన ఆయన ఈనెల 7న మోతే తాసిల్దార్ సంఘమిత్ర గారు వికలాంగురాలు అయిన మట్టపల్లి పూలమ్మ భర్త వెంకటాచలం పేరిట ఉన్న ఏడెకరాల 10 గుంటల వ్యవసాయ భూమిని ఫ్యామిలీ మెంబర్స్ అయినా ఆమెకు ఆమె కుమారుడు మట్టపల్లి రఘుకు ఆమె అత్త మట్టపల్లి లింగమ్మకు ఎలాంటి నోటీసులు పంపకుండా సూర్యాపేట కార్పొరేషన్ బ్యాంకులో మాటి కేషన్ లోన్ కూడా ఉన్నప్పటికీ ఒరిజినల్ పాస్ పుస్తకాలు బ్యాంకులో ఉన్నప్పటికీ బ్యాంకు అధికారులకు సైతం ఎలాంటి సమాచారం ఇవ్వకుండా తప్పుడు పాస్ పుస్తకాలను సృష్టించి అక్రమ మార్గంలో రిజిస్ట్రేషన్ చేసి వికలాంగురాలు మట్టపల్లి పూలమ్మకు అన్యాయం చేశారని ఇది వికలాంగుల సమాజాన్ని అవమానపరచడమేనని ఆవేదన వ్యక్తం చేసిన ఆయన తెలంగాణ ప్రభుత్వం ఓ పక్క తాము ధరణిని ప్రక్షాళన చేస్తున్నామని భూభారతి పేరిట అక్రమాలను అరికడతామని చెప్తుంటే మోతే తాసిల్దార్ సంఘ మిత్ర గారు మాత్రం వికలాంగుల భూములను వికలాంగులకు తెలియకుండా సకలాంగులకు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేస్తూ వికలాంగుల నోట్లో మట్టి కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు మోతే తాసిల్దార్ అక్రమ రిజిస్ట్రేషన్ ఘటనపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి సమగ్ర విచారణ జరిపి అట్టి అక్రమ పట్టాను వెంటనే రద్దుచేసి తాసిల్దారును వెంటనే సస్పెండ్ చేయాలని లేకుంటే భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా తమ ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని అవసరమైతే వికలాంగురాలు మట్టపల్లి పూలమ్మకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ త్వరలోనే తెలంగాణ రాష్ట్ర సచివాలయాన్ని కూడా ముట్టడిస్తామని వెల్లడించారు ఈ కార్యక్రమంలో బాధితురాలు మట్టపల్లి పూలమ్మ ఆమె కుమారుడు రఘు భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి సూర్యాపేట జిల్లా నాయకులు పేర్ల సోమయ్య యాదవ్ కొండ సైదులు యాదవ్ దివ్యాంగుల హక్కుల సాధన సమితి రాష్ట్ర నాయకులు బెంజారపు బిక్షపతి భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు గోగుల శేఖర్ రెడ్డి జానమ్మ పాల్గొన్నారు

# పన్ను వసూలు వేగవంతం చేయాలి...!

– సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్



**మిర్యాలగూడ, జనవరి 27, ( ప్రజాజ్యోతి ):**

మున్సిపల్ పరిధిలో ఆస్తి, నల్లా పన్నుల వసూలు వేగవంతం చేయాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ ఆదేశించారు . పాలక వర్గం పదవీకాలం ముగియడంతో స్పెషల్ ఆఫీసర్ గా బాధ్యతలు చేపట్టిన సబ్ కలెక్టర్ మొదటిసారిగా సోమవారం స్థానిక మునిసిపల్ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది తో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ గృహ, దుకాణాల సముదాయం, అపార్ట్ మెంట్ల, మాల్స్ పెండింగ్ బకాయిలు ఈ నెల 28 నుండి వసూళ్లు ప్రారంభించాలని కోరారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ పెండింగ్ లేకుండా చూడాలన్నారు . పెండింగ్ లో ఉన్న పనులను వెంటనే ప్రారంభించాలని కోరారు. పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని,ఉత్తమ మున్సిపాలిటీగా తీర్చి దిద్దేందుకు అంకిత భావంతో పని చేయాలన్నారు . ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఎండీ. యూసుఫ్, డిఇఇ వెంకన్న, రెవిన్యూ ఆఫీసర్ జి.జ్ఞానేశ్వరి, టీపిఎస్ అంజయ్య, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ ధనుంజయ, హెల్త్ అసిస్టెంట్ జాఫర్, జె ఎ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత పుర్రు నివారణ టీకాలను సద్వినియోగం చేసుకోండి



**రామన్నపేట జనవరి 27 ప్రజాజ్యోతి**

రామన్నపేట మండలంలోని జనంపల్లి గ్రామంలో సోమవారం ప్రభుత్వం అందించే ఉచిత పుర్రు నివారణ టికాలను శ్రీ మల్లికార్జున గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం అధ్యక్షురాలు గోగు పద్మ వెంకటేశ్వర్లు యాదవ్ ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షురాలు మాట్లాడుతూ గొర్రెల, మేకల పెంపకం దారులకు పుర్రు నివారణ టీకాలను ప్రభుత్వం ఉచితంగా వేస్తున్నందున గ్రామంలో ఉన్న పెంపకం దారులు సద్వినియోగం చేసుకోగలరని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ భాను చందర్, పండుగ స్వామి, ఎర్రబోయిన కిష్టయ్య, ఆగు ఎల్లయ్య, ఆగు సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు మహా ధర్నాను జయప్రదం చేయండి

**నార్కట్ పల్లి జనవరి 27( ప్రజాజ్యోతి )**



నల్గొండ క్లాక్ టవర్ చౌరస్తా దగ్గర రైతు వ్యతిరేక సర్కార్ పై బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరగబోతున్న ధర్నాకు ముఖ్యఅతిథిగా బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు విచ్చేయుచున్న సందర్భంగా నకిరేకల్ నియోజకవర్గంలోని బి ఆర్ ఎస్ ప్రజా ప్రతినిధులు,పార్టీ ప్రతినిధులు, రైతు సంఘం నాయకులు, మాజీ అధ్యక్షులు, కార్యకర్తలు, ముఖ్యంగా రైతులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చెరువుగట్టు మాజీ సర్పంచ్ మల్గా బాలకృష్ణ మీడియా సమావేశంలో సోమవారం తెలిపారు.

# ఘనంగా బాబా ఇన్ఫ్రాస్ట్రక్చర్ మేనేజర్ అలీం జన్మదిన వేడుకలు



**భువనగిరి,జనవరి 28 (ప్రజాజ్యోతి )**

యాదాద్రి భువనగిరి జిల్లా బాబా ఇన్ఫ్రాస్ట్రక్చర్,మేనేజర్ పేదల పక్షపాతి అబ్దుల్ అలీం వేడుకలను ప్రముఖ ప్రెస్ ఫోటో గ్రాఫర్ ఎండీ జాకిర్ ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం, శాలువాతో సత్కరించి,స్వీట్ అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ భువనగిరి పట్టణ యువజన నాయకులు సయ్యద్ విఖార్ అహ్మద్,మాట్లాడుతూ యువనేత బాబా ఇన్ఫ్రా డెవలపర్ చైర్మన్ ఎం ఏ,మజీద్ బాబా సౌజన్యంతో నిరుపేదలను ఆదుకునే మంచి మనసున్న వ్యక్తి అన్న అంటే నేనున్నానని,కుల మతా లకు అతీతంగా ప్రతి పేద వారిని ఆర్థికంగా,మరియు వివిధ రకాలుగా సహాయం అందించే అలీం నిండు నూరేళ్ల అయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో సదా వర్ధిల్లాలని ఇటువంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనసారా దీవించారు.ఈ కార్యక్రమం లో రవి,సురేష్,ఇర్ఫాన్ ఫహీం పాల్గొన్నారు.

# ఉత్తమ పశువైద్యురాలిగా డాక్టర్ అఖిల

## డాక్టర్ అఖిల ను సన్మానించిన బిఆర్ఎస్ నేతలు



**నడిగూడెం, జనవరి 27 , ప్రజాజ్యోతి:**

మండల కేంద్రంలో గల వెటర్నరీ వైద్యశాల వైద్యాధికారి అఖిల మండల ఉత్తమ పశు వైద్యురాలిగా ఎంపిక కావడం పట్ల హర్షం ప్రకటించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా డివిహెచ్ఓ శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ పశు వైద్యురాలిగా ఎంపిక కావడం పట్ల మండల కేంద్రంలో గల టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ నాయకులు భువనగిరి ఉపేందర్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి కాసాని సతీష్., మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, మండల పార్టీ ఉపాధ్యక్షులు దున్న రవి, మండల బీసీ సెల్ ఉపాధ్యక్షులు మేకల గంగరాజు,.మండల మైనార్టీ నాయకులు జలీల్,. బుడే సాహెబ్,ఉద్యమ నాయకులు దున్న ప్రవీణ్, డాక్టర్ సైదులు,దున్న అభి. దున్న శ్రీనివాస్. తదితరులు పాల్గొన్నారు.

# మంద మారయ్యను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**నార్కట్ పల్లి జనవరి 27( ప్రజా జ్యోతి )**

మండల కేంద్రానికి చెందిన కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు మాజీ వార్డు సభ్యులు మంద మారయ్య, ఇటీవల వెన్నుముక చికిత్స జరిగి తన ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను మాజీ సర్పంచ్ పుల్లెంల అచ్చాలు గౌడ్, మాజీ మండలాధ్యక్షుడు సట్టు సత్తయ్య పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యానాల రామ్ రెడ్డి, వేముల నరసింహ గౌడ్, బిక్షపతి, జేరిపోతుల భరత్ గౌడ్, ప్రజ్ఞా పురం సత్యనారాయణ , ఎస్ కే సమద్, బండారు చందు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలకు ప్రజల ఆదరణ

## విలేకరులతో మాట్లాడుతున్న పోరల్ల సతీష్



**ఆలేరు, జనవరి 27 (ప్రజాజ్యోతి):**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ప్రజల నుండి వస్తున్న ఆదరణ చూసి బి.ఆర్.ఎస్ నాయకులకు నిద్ర పట్టడం లేదని, గ్రామ సభకు వస్తున్న దరఖాస్తులే బి ఆర్ ఎస్ పదేళ్ల చేతగాని పాలనకు నిదర్శనమని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ అధ్యక్షుడు పోరాళ్ళ సతీష్ అన్నారు. సోమవారం ఆలేరు పట్టణంలోని ఇందిరా కాంగ్రెస్ భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు ప్రజల ఆదరణ చూసి బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులకు నిద్ర పట్టడం లేదని, ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ఇంటింటికి చేరుతున్నాయని, గతంలో ఎన్నడు లేని విధంగా పార్టీకి పేద ప్రజల నుండి వస్తున్న ఆదరణ ఆదరణ చూసి మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత ఎక్కడ వెళ్లిన ప్రజల నుండి నిరసనలు వ్యక్తం చేస్తున్నారని అన్నారు. పదేళ్ల పాలలను పేద ప్రజలకు ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, డబుల్ బెడ్ రూమ్ పంపిణీలో ఉన్నవారికి, పార్టీ వారికి దక్కాయని అందుకే వారికి ఎన్నికలలో బుద్ధి చెప్పారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పేద ప్రజలకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు అందించేందుకు ప్రజల ముంగిటికి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన వారి అందరికీ పథకాలు దక్కుతాయని, ఈ విషయంలో వారికి నమ్మకం కుదిరింది కాబట్టే పేద ప్రజలు పెద్ద ఎత్తున దరఖాస్తులు చేసుకుంటున్నారని అన్నారు. ఈ సమావేశంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్, నాయకులు మన్నె సంతోష్, ఎం వెంకటేష్, డి రాజశేఖర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# నిశ్శబ్ద విప్లవం ప్రజా యుద్ధ నౌక గద్దర్ గూర్చి నోరు జాగ్రత్త బండి సంజయ్: నిరొగోండ కిష్టయ్య

**రాజాపేట ,జనవరి 27 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ రాష్ట్రంలో ఏ సమస్యలు లేనట్టు నిశ్శబ్ద విప్లవం ప్రజా యుద్ధ నౌక గద్దర్ గూర్చి బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి నిరొగోండ కిష్టయ్య అన్నారు. సోమవారం రాజాపేట లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ పోరాటంలో ఆటపాటలతో తెలంగాణ సాధించిన వాక్య కళాకారుడు గద్దర్ ను బండి సంజయ్ కులాల మతాల మధ్య చిచ్చుపెట్టి భారతదేశాన్ని నాశనం చేయడానికి బీజేపీ ప్రభుత్వం పూనుకున్నారు .గద్దర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ వెనకాల కేంద్ర హోమ్ మినిస్టర్ అమీషా, నరేంద్ర మోడీ ప్రధానమంత్రి ఉన్నారని ఆయన తెలిపారు, ఇకనైనా గద్దర్ పై వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని లేనిచో బండి సంజయ్ ను తెలంగాణ లోని గ్రామాల్లో తిరగనియ్యమని హెచ్చరించారు.

# మృతుని కుటుంబానికి గౌటే లక్ష్మణ్ 50 కిలోల బియ్యం సహాయం



**రాజాపేట, జనవరి 27 (ప్రజా జ్యోతి)**

రాజాపేట లో గౌటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల మరణించిన సీత విట్టల్ కుటుంబానికి సోమవారం గౌటే లక్ష్మణ్ 50 కిలోల బియ్యం సహాయం గా అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు మాజీ సర్పంచ్ ఆడెపు ఈశ్వరమ్మ శ్రీశైలం, కాకళ్ళ ఐలయ్య, సకినాల ఉపేందర్, పొట్టబత్తిని నరహరి, పొట్టబత్తిని వెంకటేష్, చిగుళ్ల బీరప్ప, సుంచు నారాయణ ఆడపు శేఖర్, సీత లక్ష్మీనారాయణ, పొట్ట బత్తిని భద్రయ్య, పొట్ట బత్తిని బాబు, కూతాటి రమేష్, వరిమడ్ల కనకయ్య, రేగు ఉపేందర్, కాకళ్ళ ఉపేందర్, గౌటే కృష్ణ, గౌటే సతీష్, ఎనబోయిన వెంకటేష్, కుడుదుల మహేష్, గౌటే అరుణ్ పాల్గొన్నారు.

# జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల భాగంగా అవగాహన సదస్సు

**దేవరకొండ డివిజన్ రోడ్డు ప్రమాదాల రహిత డివిజన్ గా మార్చడమే లక్ష్యం. దేవరకొండ**

**ఏఎస్పీ పి. మౌనిక, ఐపీఎస్.**

**రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత,రోడ్డు భద్రతా నియమాలు నిబంధనలు పాటించాలి,ప్రమాదాల నివారణకై మిషన్ త్రిబుల్ ఆర్ నూతన కార్యక్రమం ఏర్పాటు చేసిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్**




**మల్లేపల్లి, జనవరి 27, (ప్రజా జ్యోతి ):**

మండల కేంద్రంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా ఈ సంవత్సరంలో జిల్లాలో యాక్సిడెంట్ ఫ్రీ యే లక్ష్యంగా కొండమల్లేపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో మిషన్ త్రిబుల్ ఆర్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో దేవరకొండ ఎఎస్పి గారు మాట్లాడుతూ దీని యొక్క ముఖ్య ఉద్దేశం జిల్లాలో ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా,రోడ్డు నియమాలు నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని అన్నారు.ప్రమాదాలు ఎక్కువగా అతివేగంగా వాహనాలు నడుపుతూ అనేక ప్రమాదాలకు గురి అవుతున్నారని,వాహనాలు నడిపే సమయంలో తమ ప్రాణాలనే కాకుండా తమపై ఆధారపడి కుటుంబ సభ్యులను దృష్టిలో వుంచుకొని వాహనాలను నడుపుతూ సురక్షితంగా గమ్యస్థానం చేరుకోవాలని అన్నారు.వాహనదారులు వాహన వేగం నిర్ణీత వేగం తగ్గించి నడపడం వల్ల ప్రమాదాలు తగ్గుతాయని అన్నారు.అలాగే డ్రంకెన్ డ్రైవ్, అతివేగం, మొబైల్ ఉపయోగిస్తూ డ్రైవింగ్, సీట్ బెల్ట్ లేకుండా ప్రయాణించుట హెల్మెట్ లేకుండా ప్రయాణించడం లాంటి సమయంలో రోడ్డు ప్రమాదం సంబవిస్తే అధిక ప్రమాదం జరిగే అవకాశం ఉంటుందని జాగ్రత్తలు పాటిస్తూ, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ సురక్షితంగా తమ గమ్యాన్ని చేరాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు కావలసిన తగు చూచనల పైన గ్రామ ప్రజలు తమ దృష్టికి తీసుకొస్తే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని అన్నారు. ప్రతి గ్రామంలో ప్రమాదాల నివారణకు విలేజ్ రోడ్ సేఫ్టీ కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందని వారు ప్రమాదాలకు గల కారణాలు నివారణకు తీసుకోవాల్సిన చర్యలు ప్రమాదాల జరిగినప్పుడు తక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు.అనంతరం కొత్త మోటార్ వాహనాల చట్టం యొక్క రూల్స్ మరియు పెరిగిన పైన వివరాలు తెలియపరిచినారు అదే విధంగా దేవరకొండ డివిజన్లో ప్రమాదరహిత డివిజన్ గా తయారు చేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.ట్రాఫిక్ నియమ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠినంగా వివరిస్తామని ఈ సందర్భంగా ఏఎస్పీ దేవరకొండ గారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఏఎస్పీ పి మౌనిక, కొండమల్లేపల్లి సిఐ ధనుంజయ, ఎస్సై రామూర్తి డి.టి.ఆర్బి మరియు పోలీస్ కళాబృందం స్థానిక పెద్దలు, 500 మంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధిలో కౌన్సిలర్ల పాత్ర వెలకట్టలేనిది

## కౌన్సిలర్లను సన్మానించిన బిఆరెస్ శ్రేణులు



**భూదాన్ పోచంపల్లి, జనవరి 27 (ప్రజాజ్యోతి)**

మున్సిపాలిటీలోని ముక్తాపూర్ గ్రామ అభివృద్ధిలో స్థానిక కౌన్సిలర్లు దారెడ్డి మంజుల వేణుగోపాల్ రెడ్డి, కొంగరి కృష్ణ పాత్ర వెలకట్టలేనిదని మాజీ సర్పంచ్ మునుకుంట్ల బాలచంద్రం గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. భూదాన్ పోచంపల్లి మున్సిపల్ పాలకవర్గం కౌన్సిలర్ల పదవి విరమణ సందర్భంగా వారిని బిఆరెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం కౌన్సిలర్లు మాట్లాడుతూ గడిచిన ఐదేళ్ల కాలంలో గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేశామని సహకరించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు దారెడ్డి మల్లారెడ్డి మునుకుంట్ల బాలచంద్రం గౌడ్ మాజీ ఎంపీటీసీ గుండ్ల హరిశంకర్ గౌడ్ చెన్నకేషవ దేవస్థానం మాజీ ఛైర్మన్ నక్కల రాజిరెడ్డి కొండమడుగు నర్సింహ బండారు బుచ్చిరెడ్డి బిఆరెస్ పట్టణ ఉపాధ్యక్షుడు కొండమడుగు రోషన్ వార్డ్ అధ్యక్షుడు గోదాస్ పాండు కొండమడుగు రమేశ్వర్ జక్కలి ఐలయ్య యాదవ్ పుట్టపక కృష్ణ లింగస్వామి మల్లేష్ చందన్ తదితరులు పాల్గొన్నారు.

# సంతు సేవాలాల్ దేవాలయానికి భూమి కేటాయించండి

## యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కు వినతి

**సంస్థాన్ నారాయణపురం, జనవరి 27, (ప్రజాజ్యోతి):**



సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో గిరిజనుల ఆరాధ్య దైవమైన శ్రీ సంతు సేవాలాల్ దేవాలయానికి, బంజారా భవన్ లకు రెండు ఎకరాల భూమి కేటాయించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు కు బంజారా సేవా సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ ను కలిసి బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు బిక్షపతి నాయక్ ఆధ్వర్యంలో పలువురు నేతలు కలిశారు. మండల వ్యాప్తంగా 28 గిరిజన తండాలు ఉన్నాయని 15 వేల వరకు గిరిజనులు జీవిస్తున్నారని తెలిపారు. గిరిజనుల ఆరాధ్య దైవమైన శ్రీ సంత సేవాలాల్ దేవాలయాన్ని, బంజారా భవన్ ల నిర్మాణానికి ప్రభుత్వ భూమిని కేటాయించాలని కోరారు. వినతి పత్రం తో పాటు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కలెక్టర్ కు రాసిన ఉత్తరాన్ని అందజేశారు. స్పందించిన కలెక్టర్ చౌటుప్పల్ ఆర్డీవోకు అనుకూలమైన ప్రభుత్వ భూమి ఎక్కడ ఉన్నదో చూసి పరిశీలించాలని ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు కరంటోత్ శ్రీను నాయక్, పలువురు గిరిజన నాయకులు కాట్రోత్ సాగర్, బానోత్ కిషన్, జరుపుల జగన్, పానుగోతు బాలునాయక్, కరెంటోథ్ శ్రీరామ్, కరంటోత్ గోపి, రామ్ సింగ్, జరుకుల రఘు, సభావ త్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నాయకులు

**మల్లేపల్లి,జనవరి 27, (ప్రజాజ్యోతి):**

దేవరకొండ పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, వార్డు సభ్యులు, మరియు కో అప్షన్ సభ్యుల ఆత్మీయ వీడ్కోలు సమావేశ కార్యక్రమంలో పాల్గొని అనంతరం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, వార్డు సభ్యులు, మరియు కో అప్షన్ సభ్యులకు సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేసిన కొండమల్లేపల్లి మండల ఆల్ ఇండియా బంజర సేవా సంఘం అధ్యక్షులు రమావత్ లాలు నాయక్, ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ సురేష్ నాయక్, కోల్ ముంతల్ పహాడ్ మాజీ సర్పంచ్ రవి నాయక్,గన్యా నాయక్ తండా మాజీ సర్పంచ్ రాములు నాయక్, బంజారా సంఘం నాయకులు వస్రం నాయక్ పాల్గొన్నారు.



# పలు ట్రైన్లను ఆపుటకు రామన్నపేట రైల్వేస్టేషన్లో అనుమతి ఇవ్వాలి

*రామన్నపేట జనవరి 27 (ప్రజా జ్యోతి)*

భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మరియు నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం రామన్నపేట రైల్వే సంబంధించిన సిఫార్సు లేఖలను అడిషనల్ జనరల్ మేనేజర్ నీరజ్ అగర్వాల్ కు అందజేయడం జరిగింది. సికింద్రాబాద్ రైల్వే నిలయంలో అడిషనల్ జనరల్ మేనేజ్ నీరజ అగర్వాల్ కలిసి వినతి పత్రం సమర్పించిన మాజీ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వనం చంద్రశేఖర్ రామన్నపేట రైల్వేస్టేషన్లో గత కొన్ని సంవత్సరాల నుండి రైల్వే



శాఖ కేంద్ర ప్రభుత్వం కరోనా సాగు చెప్పి మిర్యాలగూడ మెమో నారాయణాద్రి ఫలక్నామ రైలను నిలుపుదల చేయడం జరిగింది వెంటనే ఈ రైళ్లను రామన్నపేట రైల్వే స్టేషన్లో ఆపాలని ఎంపీ ఎమ్మెల్యే జివెం లేఖలు ఇవ్వ దం జరిగింది అలాగే దీనితోపాటు మరికొన్ని రైళ్లనుశబరి చెన్నై పల్నాడు ఇతర ట్రైన్లను కూడా ఆపాలని వినతిపత్రం ద్వారా ఇవ్వడం జరిగింది. రైల్వే అధికారులు సాలుకూలంగా సమాధానం ఇచ్చినారు ఇట్టి లేఖలను రైల్వే మంత్రిత్వ శాఖ మరియు రైల్వే బోర్డు కు పంపించడం జరుగుతుందని వారు చెప్పినారు.

## కార్పెంటర్స్ వర్కర్స్ యూనియన్ కమిటీ ఎన్నిక

*నకిరేకల్, జనవరి 27 (ప్రజా జ్యోతి)*

నకిరేకల్ కార్పెంటర్స్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా దిగోజు వెంకటాచారి, కోశాధికారిగా పగిడోజు మహేంద్ర చారిని సోమవారం ఎన్నుకున్నారు. ఈ సంఘ సమావేశం స్థానిక విశ్వకర్మ కమ్యూనిటీ హాల్లో నిర్వహించారు. వీరిని అధికారికంగా ఆ సంఘం ఎన్నిక అధికారులైనా చౌడోజు వెంకటేశ్వర్లు తాటికొండ సత్యనారాయణ ప్రకటించారు. ఈ సందర్భంగా ఎన్నికైన దిగోజు వెంకటాచారి పగిడోజు మహేంద్ర చారి మాట్లాడుతూ కార్పెంటర్స్ వర్కర్స్ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలోఆ సంఘం ఉపాధ్యక్షులు తాడోజు నాగార్జునచారి,కార్యదర్శి గడగోజు విశ్వజ్ఞాచారి చారి.సహాయ కార్యదర్శి తుంగతుర్తి నర్సంహ్మాచారి.గౌరవ అధ్యక్షులు తాటికొండ లక్ష్మయ్య , గడగోజు నరసింహచారి, మోరోజు ధనుంజయ్యాచారి,





మోపూరి చంద్రమౌళి, కార్యవర్గ సభ్యులు కె.సైదాచారి , జీ.సతీషు, యం.బ్రహ్మ చారి, జి.రవీంద్రచారి, ఉపేందరచారి, కె.బ్రహ్మాచారి యం. జలెందరచారి, తోపాటు 70మంది కార్పెంటర్లు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్ పింఛన్ రద్దు చేయాలని పిఆర్టియు ఆధ్వర్యంలో తాసిల్దార్ కు వినతి పత్రం అందజేత



*ఆలేరు, జనవరి 27 (ప్రజాజ్యోతి):*

సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని విజ్ఞప్తి చేస్తూ పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఇచ్చిన పిలుపుమేరకు సోమవారం ఆ సంఘం నాయకులు ఆలేరు మండల తహసీల్దార్ అంజిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గడసంతల మధుసూదన్ మాట్లాడుతూ సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దుచేసి ఓ పి ఎస్ విధానాన్ని అమలు చేయాలని అన్నారు. సిపిఎస్ విధానం రద్దు చేసే వరకు పి ఆర్ టి యు సంఘం ఉద్యమిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మాదాని జోసెఫ్, రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు బుషపాక రాములు, ఆకుల వేణుగోపాల్, సత్యనారాయణ రెడ్డి, పూల నాగయ్య, చామల శ్రీధర్, లక్ష్మణ్, సైదులు, సంపత్ తదితరులు ఉన్నారు.

## మోచి సంఘం సభ్యుల ఎన్నిక



*చిట్యాల జనవరి 27 ప్రజా జ్యోతి*

చిట్యాల మండలం సమగర మోచి కుల సంఘం అధ్యక్షులుగా వెలిమినేడుకు చెందిన మాస జగన్, కార్యదర్శిగా చిట్యాల పట్టణానికి చెందిన దొంతుల నవీన్ కుమార్, కోశాధికారిగా చంద్రగిరి శివ మదన్, ఆర్గనైజర్ సెక్రెటరీగా తుంగతుర్తి వెంకటేష్ సోమవారం ఎన్నికయ్యారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాస శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు మాస రమేష్, మాజీ అధ్యక్షులు కానుకుర్తి వెంకటయ్య, దొంతుల జంగయ్య సమక్షంలో ఈ ఎన్నికలు జరిగాయి.

## ఎమ్మెల్యే పిఏ సురేష్ కు ఎజాజ్ జన్మదిన శుభాకాంక్షలు

సురేష్ ను సన్మానిస్తున్న ఎజాజ్

*ఆలేరు, జనవరి 27 (ప్రజాజ్యోతి):*

ప్రభుత్వ వి, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పి ఆర్ ఓ సురేష్ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆలేరు పట్టణ అధ్యక్షుడు ఎజాజ్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సోమవారం ఆలేరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సురేష్ ను కలిసిన ఎం ఏ ఎజాజ్ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆలేరు పిఏసిఎస్ డైరెక్టర్ కట్టెగోమ్ముల సాగర్ రెడ్డి, నాయకులు మన్నే సంతోష్, దూడల రాజశేఖర్ గౌడ్, కాసుల భాస్కర్, పాలేటి అనిల్ కుమార్, పోరాల్ల సతీష్ తదితరులు ఉన్నారు.



## ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి గ్రామస్తుల సహకారం కావాలి

*నార్కట్ పల్లి జనవరి 27 ( ప్రజా జ్యోతి ):*



మన ఊరు మన పాఠశాల అనే నినాదాన్ని ప్రతి ఒక్కరు పాటిస్తూ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ముందుకు సైతం రావాలని కాంగ్రెస్ మాజీ సర్పంచ్ కొమ్ము న బోయిన మల్లేష్ యాదవ్ అన్నారు. ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కోసం గ్రామస్తులు ఇంటికి– నెలకి 100 బడికి చందా " నినాదం ద్వారా గ్రామంలోని మొత్తం 220 ఇండ్లకి 264000 రూపాయలు వస్తాయని, వాటితో పాఠశాలలోని మౌలిక వసతుల ను కల్పించడంతోపాటు విద్యా వాలంటీర్లను ఏర్పాటుచేసి నాణ్యమైన విద్యను అందించాలని ఆయన సోమవారం పత్రికా సమావేశంలో తెలిపారు.

## కార్పెంటర్ యూనియన్ 20 కుర్చీలు బహుకరణ



*నకిరేకల్, జనవరి 27 (ప్రజా జ్యోతి)*

నకిరేకల్ కార్పెంటర్స్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కు వాళ్ళ పెద్దమ్మ, పెద నాన్న కీ.శే, చెన్నోజు నరసింహచారి పూలమ్మ గార్ల జ్ఞాపకార్థం వారి కుమారుడు కోడలు గడగోజు విశ్వజ్ఞాచారి,జ్యోతి సోమవారం 10వేల రూపాయలు విలువ చేసే 20 కుర్చీలను బహుకరించారు. వారికి సంఘం తరఫున ప్రత్యేకమైన ధన్యవాదాలలు తెలియజేసి వాళ్ళ కుటుంబ సభ్యులు ను శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షులు దిగోజు వెంకట చారి కోశాధికారి పగిడోజు మహేంద్ర చారి, ఉపాధ్యక్షులు తాడోజు నాగార్జు నచారి, కార్యదర్శి గడగోజు విశ్వజ్ఞాచారి చారి సహాయ కార్యదర్శి తుంగతుర్తి నర్సంహ్మాచారి, గౌరవ అధ్యక్షులు, తాటికొండ లక్ష్మయ్య, గడగో జు నరసింహచారి, మోరోజు ధనుంజయ్యాచారి, మోపూరి చంద్రమౌళి, కార్యవర్గ సభ్యులు కె.సైదాచారి , జీ.సతీషు, యం.బ్రహ్మాచారి,జి జి. రవీంద్ర చారి, ఉపేందరచారి, కె.బ్రహ్మాచారి యం.జలెందరచారి, పాల్గొన్నారు.

## కార్పెంటర్ యూనియన్ కు బీరువా బహుకరణ



*నకిరేకల్ జనవరి 27 (ప్రజా జ్యోతి)*

నకిరేకల్ కార్పెంటర్స్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కు వాళ్ళ నాన్న క్రీ.శే శ్రీరామోజు భద్రయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారుడు శ్రీరామోజు లక్ష్మణా చారి సోమవారం 6వేల రూపాయలు విలువ చేసే బీరువాను బహుకరించారు. వారికి సంఘం తరపున ప్రత్యేకమైన ధన్యవాదాలలు తెలియజేసి ఆయనను శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షులు దిగోజు వెంకటచారి కోశాధికారి పగిడోజు మహేంద్ర చారి, ఉపాధ్యక్షులు తాడోజు నాగార్జునచారి, కార్యదర్శి గడగోజు విశ్వజ్ఞాచారి చారి. సహాయ కార్యదర్శి, తుంగతుర్తి నర్సంహ్మాచారి, గౌరవ అధ్యక్షులు, తాటికొండ లక్ష్మయ్య, గడగోజు నరసింహచారి, మోరోజు ధనుంజయ్యాచారి, మోపూరి చంద్రమౌళి, కార్యవర్గ సభ్యులు కె.సైదాచారి, జీ.సతీషు, యం.బ్రహ్మాచారి, జి జి.రవీంద్రచారి, ఉపేందరచారి, కె.బ్రహ్మాచారి యం.జలెందర చారి, పాల్గొన్నారు.

## పోచంపల్లి మున్సిపల్ ప్రత్యేక అధికారిగా అడిషనల్ కలెక్టర్ గంగాధర్

*భూదాన్ పోచంపల్లి, జనవరి 27 (ప్రజాజ్యోతి)*



యాదాద్రి భువనగిరి జిల్లా స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ గంగాధర్ భూదాన్ పోచంపల్లి పురపాలక సంఘం ప్రత్యేక అధికారిగా సోమవారం రోజున బాధ్యతలు స్వీకరించారు. మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర నాయక్ ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి



**హాలియా,జనవరి27(ప్రజా జ్యోతి)**

కేంద్ర ప్రభుత్వం చర్యగా కొన్ని మెరుగులు దిద్ది పాత పెన్షన్ పోలి ఉండేలా ఏకీకృత పెన్షన్ స్కీమ్ అమలు చేసేందుకు కుట్ర చేస్తుందని ఇట్టి విధానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయవద్దంటూ పిఆర్ టియు టీఎస్ అనుముల మండలం కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మండల తహసీల్దార్ రఘు కు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి చెన్ను వెంకట్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రం ఏకికృత పెన్షన్ స్కీమ్ ను రాష్ట్రాలు అమలు చేయాలంటూ కోరే అవకాశము ఉందని దీని ద్వారా ఉద్యోగులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో మేనిఫెస్టోలో పెట్టిన విధంగా సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు లోక్యానాథ్,విజయ్ పాల్ రెడ్డి, మండల కార్యదర్శి అహ్మద్ సభ్యులు సైదులు,అంజయ్య, సైదిరెడ్డి,ముజాహిద్,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళా పోస్టర్ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**జాబ్ మేళా పోస్టర్ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**



**ఆలేరు జనవరి 27 (ప్రజాజ్యోతి):**

ఈనెల 30న ఆలేరు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ సహకారంతో నిర్వహించనున్న మెగా జాబ్ మేళా-2025 పోస్టర్ ను ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆవిష్కరించారు. సోమవారం ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ చదువుకున్న యువతకు వారికి తగిన విధంగా ఉద్యోగం అందేందుకు స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న కృషి అపూర్వమని, వారి నైపుణ్యముకు తగిన విధంగా ఈ జాబ్ మేళాలో వారికి ఉద్యోగం తప్పక వస్తుందని, ప్రభుత్వ ఉద్యోగులకు దీటుగా ప్రైవేటు సంస్థలలో కూడా వారికి మెరుగైన వేతనాలు ఇచ్చేందుకు మల్టీ నేషనల్ కంపెనీలు ఉన్నాయని, నిరుద్యోగులు ఇటువంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజారాం, వైస్ ప్రిన్సిపాల్, ప్లేస్మెంట్ అధికారి నాగమణి, నందకుమార్ ఉన్నారు.

# పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని వినతి



**నకిరేకల్, జనవరి 27 (ప్రజా జ్యోతి)**

నకిరేకల్ మండల పిఆర్టియు ఆధ్వర్యంలో మధ్యాహ్నం భోజన విరామ సమయంలో నకిరేకల్ మండల తాహసిల్దార్ కి సిపిఎస్ రద్దు యుపిఎస్ కూడా వద్దు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు మండల శాఖ అధ్యక్షులు వంటల ఆనంద్ బాబు, ప్రధాన కార్యదర్శి చిక్కుల సుధాకర్, రాష్ట్ర అసోసియేటీ అధ్యక్షులు కప్పల యాదయ్య, మండల అసోసియేటీ అధ్యక్షులు ఒట్టె సైదులు, పొడిచేటి శంకర్, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

# పార్క్ చేసి ఉన్న లారీలే టార్గెట్

**నలుగురు నిందితులు అరెస్ట్, మరో ఇద్దరు పరారీ**

**వీరి వద్ద నుండి రెండు ఎర్టిగా కార్లు, 8,50,000/- విలువ గల రెండు లారీలు స్వాధీనం**

**నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి**



**నల్లగొండ జనవరి 27 (ప్రజా జ్యోతి)**

నల్గొండ పట్టణం రామ్ నగర్ కు చెందిన పాలడుగు రాజు తన లారీని తిప్పర్తి పోలీస్ స్టేషన్ పక్కన గల మార్కెట్ యార్డ్ నందు పార్కింగ్ చేయగా నా లారీ ని గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించుకు వెళ్ళినారని చేసిన ఫిర్యాదు మేరకు తిప్పర్తి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు లో భాగంగా సీఐ శాలి గౌరారం, ఎస్సై తిప్పర్తి వారి పోలీస్ సిబ్బంది నిన్న సాయంత్రం తిప్పర్తి సెంటర్ లో నకిరేకల్ రోడ్డు వైపు వాహనా తనిఖీలు చేస్తుండగా రెండు ఎర్టిగా కార్లు నెంబర్ ప్లేట్ లేకుండా అనుమానాస్పదంగా తిరుగుతుండడంతో కారులో ఉన్న నలుగురు వ్యక్తులను ఆపి విచారించగా ఇట్టి నలుగురు వ్యక్తులు పోలీస్ లకు పట్టుబడి కాకుండా నంబర్ ప్లేట్ లేని కారులో రాత్రిపూట తిరుగుతూ రహదారుల వెంబడి మీద చీకటి ప్రదేశాల్లో పార్క్ చేసిన లారీలను దొంగతనం చేసి విజయవాడలోనీ ఆటో నగర్ ఏరియాలో దొంగలించిన లారీలను అమ్మి సులువుగా డబ్బులు సంపాదిస్తామని నేరాన్ని ఒప్పుకున్నారు. డిసెంబర్ 23న తిప్పర్తి మండలం లోని మార్కెట్ యార్డ్ లో పార్క్ చేసిన ఏ పి 29 టీ బి 3445 రాత్రి దొంగలించి విజయవాడ ఆటో నగర్ లో షేక్ హబీబ్ కు అమ్మినారు. నేరస్తుడు మెండే వెంకన్న మరొక నేరస్తుడు గుంజేటి శ్రీను పేరు మీద ఫైనాన్స్ లో లారీ తీసుకుని ఈఎంఐలు కట్టకుండా ఫైనాన్స్ వారిని మోసం చేసి ఇట్టి ఫైనాన్స్ లారీ ని విజయవాడ ఆటో నగర్ లో షేక్ హబీబ్ కు అమ్మినారు. ఇట్టి నెరస్థుల వద్ద నుండి రెండు కేసులలో రెండు ఎర్టిగా కార్లు, 8,50,000/- విలువ గల రెండు లారీలు స్వాధీనం చేసుకుని నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించనైనది.వీరిలో కొండా సురేష్, షేక్ హబీబ్ లు పరారీలో ఉన్నారు. ఇట్టి లారీ దొంగతనం కేసును చేదించిన సి.ఐ శాలిగౌరారం కే. కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై తిప్పర్తి బి.సాయి ప్రశాంత్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ రెడ్డి, రాము మరియు తిప్పర్తి పోలీస్ స్టేషన్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# ఏపూరు పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం

**చిట్యాల జనవరి 27 ప్రజా జ్యోతి**

చిట్యాల మండలం ఏపూరు జి.పి. ఉన్నత పాఠశాలలో సోమవారం ఉచిత ఆక్యూపంక్చర్, నేచురోపతి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామస్థులు, పెద్దలు గుమ్మి వెంగళ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వివిధ రకాల వ్యాధులు, ఏపీ, షుగర్, థైరాయిడ్ వంటి వ్యాధులకు ఈ చికిత్స ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని వివరించారు. హెచ్ఎం కైసర్ సబీహా, డా. సబ్బం నరేందర్, జ్ఞాన ప్రసూన, బియమతి, లక్ష్మి, తరుణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే

**ఎమ్మెల్యేను సన్మానిస్తున్న నాయకులు**

**లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న నాయకులు**

**ఆలేరు, జనవరి 27 (ప్రజాజ్యోతి):**

ఆలేరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆలేరు నియో





జకవర్గ పరిధిలోని ఎనిమిది మండలాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి, కళ్యాణ లక్ష్మి చెక్కులను ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయా మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు ఎమ్మెల్యే బిర్లా ఐలయ్యకు కృతజ్ఞతలు తెలియజేస్తూ శాలువాతో ఘనంగా సన్మానించారు. తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్, దత్తాయపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు దేవరపల్లి మల్లేశం, జిట్ట కిషన్ యాదవ్ ఆ గ్రామానికి చెందిన లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ తదితరులు ఉన్నారు.

# రైతు మహాధర్నాను విజయవంతం చేయాలి

**బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గుగులోతు కృష్ణ నాయక్**

**వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి**

**గరిడేపల్లి,జనవరి 27(ప్రజా జ్యోతి):**

రైతులకు కాంగ్రెస్ చేసిన మోసాలను ఎండగట్టేందుకు బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నేడు నల్లగొండలో క్లాక్ టవర్ వద్ద రైతుల పక్షాన జరిగే రైతు మహా ధర్నాను వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గుగులోతు కృష్ణ నాయక్,హుజుర్నగర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి కోరారు. సోమవారం గరిడేపల్లి మండల కేంద్రములో వారు విలేకరులతో మాట్లాడుతూ సంక్షేమ పథకాలు పేదలకు అందించడంలో,రైతుల సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని దుయ్యబట్టారు పింఛన్లు రెట్టింపు చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి 13 నెలలైనా పట్టించుకోవడంలేదని ఆరోపించారు.నాలుగు పథకాలు ఒక గ్రామానికి అనడం విచిత్రంగా ఉందని అర్హులైన పేదలకు పథకాలు అందకపోవడంతో తిరుగుబాటు మొదలైంది అన్నారు.ఈ రైతు మహా ధర్నాకు బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి సింగిల్ విండో చైర్మన్లు,మాజీ ఎంపీటీసీ,సర్పంచ్ లు, అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు కార్యదర్శులు,బూత్ కమిటీల సభ్యులు,యూత్ అధ్యక్షులు, సోషల్ మీడియా సభ్యులు, నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు.



